## తూ.తూ. మంత్రంగా ఖాజీపేట మండల సర్వసభ్య సమావేశం

ఖాజీపేట, మే 31 ప్రభాతవార్త :



ఖాజీపేటలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా సాగింది. దాదాపు 19 శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వ హించాలని ఘనంగా నోటీసులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క శాఖ పైన కూడా పూర్తి సమీక్ష , సమస్యల పరిష్కారానికి చర్చించకపోవటం విడ్డూరంగా ఉందని పలువురు సొంత పార్టీ ప్రతినిధులు గుసగుసలాడుకుంటున్నారు. ఉదాహరణకి విద్యాశాఖ గురించి తీసుకుంటే ఈ ఏడాది పదవతరగతి పరీక్షా ఫలితాలలో 336 మందికి గాను కేవలం 146 మంది ఉత్తీర్ణులయి మిగతా 190 మంది ఫె యిల్ అయ్యారు. దీనికి సంబంధించి బాధ్యత వహించాల్సి మండల విద్యాశాఖ అధికారిని తప్పుడు సమాచారంతో చర్చని పక్కకి తిప్పారు.ఇక విద్యుత్ శాఖ గురించి అయితే చెప్పనలివి కాదు దాదాపు సంవత్సరం నుండి ఖాజీపేట మండలానికి విద్యుత్ శాఖ అధికారి లేడు చిన్న చిన్న గాలులకే గంటల తరబడి విద్యుత్‌కి అంతరాయం కలుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. ఈ సమావేశానికి ఏఈ స్థాయి అధికారి కానీ లేక మండల సబ్ ఇంజనీర్ అధికారి కానీ హాజరు కావాలి కానీ ఒక లైన్ మెన్ ని సమావేశానికి పంపి విద్యుత్ శాఖ వారు సమావేశాన్ని మమ అనిపించేశారు. ఒక ఏ.ఈ ని నియమించుకోలేని దుస్థితిలో పాలకులు ఉన్నారు అని సమావేశంలోనే గుసగుసలు వినపడ్డాయి. ఇక స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖకి చెందిన అంగన్ వాడీ సెంటర్లు అసలు తెరవకున్ననూ సెంటర్లు తెరిచినట్లు రికార్డుల్లో పేర్కొంటూ అధికారుల్ని తప్పుదారిపట్టిస్తున్న సెంటర్ల టీచర్లు , ఆయాల గురించి జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరీముల్లా ప్రశ్నిస్తే సమాధానం దాటవేసిన అంగన్వాడి సిడిపిఓ. ప్రజాప్రతినిధుల విషయానికొస్తే మా గ్రామంలో ఫలానా సమస్య ఉంది ఈ సమస్య గురించి సమావేశంలో చర్చించాలి అనుకునే వారికంటే సమావేశానికి ఎమ్మెల్యే వస్తున్నారు ఆయన కంట్లో మనం కనపడాలి అనుకుని సమావేశానికి వచ్చేవారు ఎక్కువగా ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## శ్రీ గాయత్రి మహాపీఠం శిలాఫలకం ఆవిష్కరణ

మైదుకూరు, మే 31 ప్రభాతవార్త



మైదుకూరు మండల పరిధిలోని యల్లంపల్లె సమీపాన గల గగ్గితిప్ప దగ్గర శ్రీ శ్రీ శ్రీ గాయత్రీ మహాపీఠానికి భూమిపూజ మరియు శిలాఫలకం మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.బుధవారం ఉ 8:15 నిముషము లకు జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరణ మరియు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి మహాపీఠం యూనిట్, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఆధికారి ఎం.యన్ రాణి,1098 నోడల్ అధికారి ఎస్. రాఘవేంద్ర, వివిధ గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు రైతు భరోసా- ఖాతాలల్లోకి రూ,7500 జమ

గోపవరం,మే 31 ప్రభాతవార్త;



మాట్లాడుతున్న ఏఓ నాయక్

నేడు మండల రైతుల ఖాతాలల్లోకి ఒక్కో రైతుకు రూ,7500 సొమ్ము జమ అవుతుందని ఏఓ అరవింద నాయక్ తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బుధవారం ఆయన విలేఖరులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ సభా భవనంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి నాయకులు, రైతులు, పాల్గొనాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిచే పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లోకి సంవత్సరపు మొదటి విడత రైతు భరోసా కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.వ్యవసాయాభివృద్ధికి ఈ సొమ్మును ఉపయోగించి,భూములను సారవంతం చేసుకోవాలని రైతులకు తెలిపారు.

## వైవియు ప్రిన్సిపాల్‌గా నేడు బాధ్యతలు స్వీకరించనున్న ఆచార్య రఘునాథ రెడ్డి

వైవీయూ, మే 31 ప్రభాతవార్త :

యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ప్రధానాచార్యులుగా డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆచార్యులు సామాను రఘునాథరెడ్డిని నియమించారు. నియామకపు ఉత్తర్వులను ఆచార్య రఘునాథ రెడ్డికి విశ్వవిద్యాలయ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ చింత సుధాకర్, రిజి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వైపి వెంకటసుబ్బయ్య అందజేశారు. విశ్వవిద్యాలయాన్ని అకడమిక్, పరిశోధన ప్రమాణాల పరంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. ఇదివరకు ప్రిన్సిపల్ స్థానంలో ఉన్న ఆచార్య కె. కృష్ణారెడ్డి తన పదవీకాలం పూర్తి కావడంతో ఈ నియామకం చేపట్టారు. సందర్భంగా నూతన ప్రధానాచార్యులు వీసీ రిజిస్ట్రార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య సామను రఘునాథ రెడ్డి డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ప్రొఫెసర్, పరిశోధకులుగా విశ్వవిద్యాలయంలో దశాబ్ద కాలంగా పనిచేస్తున్నారు. బెంగళూరు, పుత్తూరు , కడపలోని ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ కళాశాలలో 20 ఏళ్ల పాటు సహాయ ఆచార్యులుగా పనిచేశారు. ఇదివరకు యోగివేమన విశ్వవిద్యాలయ ఉప ప్రధాన ఆచార్యులుగా రెండేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉంది. ఆచార్య రఘునాథ రెడ్డి ప్రధాన ఆచార్యులుగా గురువారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

## కారు ఢీకొని స్కూటరిస్ట్‌కు గాయాలు

ఖాజీపేట, మే 31 ప్రభాతవార్త :



ఖాజీపేట మండలం లోని కడప కర్నూల్ జాతీయ రహదారి నందిపాడు కాలనీ సమీపంలో మదనపల్లి నుండి హైదరాబాద్ వెళుతున్న స్విఫ్ట్ డిజైర్ కారు అదుపు తప్పి కొత్త నెల్లూరు నుండి నందిపాడు కు వెళుతున్న శివ కృష్ణ అనే వ్యక్తిని డీ కొట్టడంతో తోపాటు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారందరిని హైవే అంబులెన్స్ లో కడపకు రిమ్స్ తరలించారు.

## బ్యానర్లతో ఓట్లు రావని ముందే తెలుసు

**దానికి ఉదాహరణ ప్రవీణ్ చేసిన ఉక్కు ఉద్యమమే**

**వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి**

ప్రొద్దుటూరు, మే 31 ప్రభాతవార్త :



బ్యానర్లతో ఓట్లు రావని తమకు ముందే తెలుసు అని దానికి ఉదాహరణ ప్రవీణ్ చేసిన ఉక్కు ఉద్యమం చేసిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికలలో సొంత వార్డులో గెలవకపోవడమేనని వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి సార్. బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని స్పష్టం చేస్తూ బ్యానర్ల ద్వారా ప్రజలకు వివరించే ప్రయత్నం చేశామన్నారు. ఆ విషయాన్ని గమనించలేని ప్రవీణ్ బ్యానర్ల వల్ల ఓట్లు రావని సూక్తులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. కానీ పొద్దుటూరు ప్రజలు బ్యానర్లపై ఉన్న అభివృద్ధిని స్పష్టంగా గమనిస్తున్నారన్నారు. అదే బ్యానర్లలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపామన్నారు. ప్రొద్దుటూరులో లోకేష్ పాదయాత్ర ఉందన్న భయంతో బ్యానర్లు ఏర్పాటు చేశారన్న ప్రవీణ్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర రూట్ మ్యాప్ ను ఒకరోజు ముందు ప్రకటించడంలోనే ప్రవీణ్ కున్న భయాన్ని గుర్తుకు వస్తుందని విమర్శించారు. నియోజకవర్గంలో టిడిపి ఒక కుక్కలు చింపిన విస్తరిగా ప్రజల అభిప్రాయపడుతున్నట్లు విమర్శించారు.

## శ్రీరామాపురం మహాపుణ్య క్షేత్రంలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం

కమలాపురం, మే 31,

ప్రభాతవార్త:



నిత్య కల్యాణ దేవతా మూర్తులు వెలసిన వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం మండలం రామాపురం మహా పుణ్యక్షేత్రంలో బుధవారం జేష్ట మాస శుక్లపక్ష ఏకాదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీవల్లీ దేవసేన సమేత ద్విగంద్ర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన మహా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ప్రతిమాసంలో శుక్లపక్ష ఏకాదశి నాడు ఉత్తర ద్వార ప్రవేశం చేసి దేవదేవులను దర్శించుకునే మహాభాగ్యం రామాపురం పుణ్య క్షేత్రంలో మాత్రమే భగవంతుడు ప్రసాదించాడు. జేష్ట మాస శుక్ల ఏకాదశిని నిర్జల ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏకాదశి నాడు మహావిష్ణువును సేవించే భక్తాదులు నీరు కూడా తీసుకొనకుండా ఉపవాస దీక్ష చేపట్టారు. సకల శుభాలు చేకూరుతాయి. బుధవారం సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నీరు సైతం తీసుకోకుండా మహావిష్ణువును జపిస్తూ ఉపవాస దీక్ష చేయడం వల్ల శ్రీమహాలక్ష్మి సంపూర్ణ అనుగ్రహం సిద్దిస్తుందని పురాణాలు ఘోషిస్తున్నాయి. ఈ సందర్భంగా రామాపురం పుణ్యక్షేత్రంలో దేవతామూర్తులకు నిత్య కల్యాణం సాయంత్రం 5.30 గంటలకు మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి వారికి ఆలయ మాఢ వీధుల్లో గరుడ వాహన సేవ అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆద్వర్యంలో అవసరమైన అన్ని రకాల భోజన వసతి ఏర్పాటు చేశారు. నిర్జల ఏకాదశి సందర్భంగా విశేషంగా భక్తులు ఆలయానికి విచ్చేసి ఉత్తర ద్వార ప్రదేవం చేసి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బి.కొత్తకోట పోలీసులు శభాష్..

**- ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కు పాదం**

**- రూ.10లక్షల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం**

బి.కొత్తకోట, మే 31,

ప్రభాతవార్త:



మన రాష్ట్రం నుంచి అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్ కొనసాగుతోంది. అయితే బి.కొత్తకోట పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణాపై డేగ కన్ను వేసి రూ.10లక్షలు విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం చేసుకొని అక్రమార్కులను అరెస్టు చేసి ఉన్నతాధికారుల చేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం అరవీడు పంచాయతీ సింగం వారిపల్లెకు చెందిన పూలవిజయ్ కుమార్(22) వృత్తి రీత్యా జేసీబీ డ్రైవర్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. డ్రైవర్ పనితో వచ్చే అర కొర డబ్బు చాలక వ్యసనాలకు బానిసైన విజయ్‌కుమార్ అత్యాశకు పోయి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ అక్రమ సంపాదనకు విజయ్‌కుమార్ మా మల్లికార్జున వత్తాసు పలికాడు. ఎర్రచందనం ఒక లోడు కర్ణాటక తరలిస్తే రూ.20వేలు ఇస్తానని చెప్పి బుట్టలో వేసుకున్నాడు. ఇలా వారిరువురు సుమారు 3 మాసాల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా కొనసాగించారు. ఇందులో భాగంగా మంగళవారం మల్లికార్జున, విజయ్‌కుమార్ ఫోన్ చేసి నేను నూలివీడు రోడ్డు పక్కన గల దొడ్ల డైరీ పక్కన ఎర్రచందనం దుంగలు దాచి ఉంచానని వాటిని బెంగళూరు సమీపంలో కటిక పల్లెలో నవీద్ బాషా వద్ద దించి రావాలని చెప్పాడు. అందుకు విజయ్‌కుమార్ సమ్మతించి ఎర్రచందనం తరలిస్తుండగా సమాచారం అందుకున్న బి.కొత్తకోట ఎస్సై రామ్మోహన్, మదనపల్లి డీఎస్పీ కేశప్ప ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివాంజనేయులు సూచనలతో తన సిబ్బందితో బెంగళూరు రోడ్డులోని గుడిపల్లి పంచాయతీ మొరవపల్లి వద్ద వల పన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వాహన తనిఖీలో భాగంగా ఏపీ 21 టీ ఎక్స్ 4906 బొలెరో వాహనం వచ్చింది. వాహనం తనిఖీ చేయగా అందులో 245.5 కిలోల సుమారు రూ.9.80లక్షలు విలువ చేసే 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని బొలెరో వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. సీజ్ చేసిన బొలెరో వాహనం విలువ సుమారు రూ.6లక్షలు ఉంటుందన్నారు. ఈ ఎర్రచందనం అక్రమ రవాణాపై ఎస్సై రామ్మోహన్ ఎ-1 ముద్దాయిగా మల్లికార్జున, ఏ62గా విజయ్‌కుమార్ ఎ-3గా బెంగళూరు కటిక పల్లెకు చెందిన నవీద్ బాషాలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా ఎర్రచందనం అక్రమ రవాణా చేపడితే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సుమారు రూ.10లక్షల విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టి నిందితుడిని అరెస్టు చేయడంపై మదనపల్లి డీఎస్పీ కేశవప్ప, బి.కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివాంజనేయులు, ఎస్సై రామ్మోహన్, పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

## మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ను వెంటనే అరెస్టు చేయాలి

కడప వైద్యవిభాగం, మే 31,

ప్రభాతవార్త:



మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్, ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్యామలలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగికంగా రెజ్లర్లను వేదించాడని పోలీసు కేసు పెట్టినా కూడా ఎఫ్ఐఆర్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. మహిళా మల్ల యోధులు తమకు న్యాయం కావాలంటూ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తుంటే వారి పట్ల దారుణంగా పోలీసులు ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయం. తమకు ఇచ్చిన పతకాలను గంగానదిలో కలపడానికి సిద్ధమయ్యారంటే బీజేపీ ప్రభుత్వానికి, దేశానికి సిగ్గుచేటు. ఇప్పటికైనా ఎంపీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్నారై సమస్యలు పరిష్కరించిన సీఎం జగన్

కడప కార్పొరేషన్, మే 31,

ప్రభాతవార్త:



ఎన్నారై సమస్యలను సీఎం వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరించారని కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, కోకన్వీనర్లు గోవిందు, నాగరాజు, ఎం.వీ నరసారెడ్డిలు పేర్కొన్నారు. తెలుగు వారికి సమస్యలు, ఇబ్బందులు ఏర్పడితే ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరిస్తుందని సతోషం వ్యక్తం చేశారు. కువైట్ హవల్లీలోని ఆర్ఆర్ హోటల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో ఎన్నారై సమస్యలను విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస ఆర్ సీపీ కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ ఇన్‌ఛార్జి మర్రి కల్యాణ్, బీసీ విభాగం ఇన్‌ఛార్జి రమణ యాదవ్, సలహాదారులు నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అబుతురాబ్, మీడియా ఇన్‌ఛార్జి బీఎన్ సింహా, సీనియర్‌సభ్యులు వైఎస్‌లాజరస్, యువజన విభాగం సభ్యులు సబ్దర్, వైఎస్ఆర్ అభిమానులు సుబ్బారెడ్డి, నరసింహ యాదవ్, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్ యాదవ్, నరసారెడ్డి, గజ్జల భాస్కర్‌రెడ్డి, ఇస్మాయిల్, మహేష్ యాదవ్, ముస్తఫా, అరవ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రేపటి నుంచి జీసీఎం ఆధ్వర్యంలో కిడ్స్ క్యాంప్

కడప వైద్యవిభాగం, మే 31, ప్రభాతవార్త:

నగరంలోని మాసాపేటలో ఉన్న బేతెస్త ప్రార్థనా మందిరంలో జూన్ 2, 3 తేదీల్లో కిడ్స్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చర్చ్ ప్రెసిడెంట్ జలతోటి ప్రభుదాస్, సెక్రటరీ తాళ్లమోపూరి భాస్కర్‌బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. బద్వేలుకు చెందిన గాస్పల్ చిల్డ్రన్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ వీరదాసరి భాస్కర్, దైవ సేవకురాలు వి.సునీత వారి బృందం ఆధ్వర్యంలో కిడ్స్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బాల బాలికల ఆత్మీయ సదస్సులు జూన్ 2, 3 తేదీల్లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. చిన్నారులు, యువత కోసం పప్పెట్ షో, ఉల్లాసవంతమైన గానములు, బైబిల్ పాఠాలు, స్కిట్స్, గేమ్స్, మ్యాజిక్ షో తదితరాలు ఉంటాయన్నారు. స్థానిక సంఘం కాపరి వర్ర వినోద్‌కుమార్ అధ్యక్షతన ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ క్యాంప్‌కు పంపించి దేవుని ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

## అవివాహిత మహిళ ఆత్మహత్య

వీరబల్లి, మే 31 ప్రభాతవార్త :

మండలంలోని వీరబల్లి గ్రామ పంచాయతీ లోని ఆసాదివాండ్ల పల్లెకు చెందిన నాగవేణి(23) బుధవారం వాస్మాయిల్ తాగి ఆత్మహత్య కు పాల్పడింది. ఈమె రాయచోటి పట్టణంలో ఆర్కే రెడీమేడ్ బట్టల షాపులో పనిచేస్తూ ఉండేది ప్రతిరోజు వీరబల్లి నుండి షాపుకు వెళ్లి పని చేసి తిరిగి వచ్చేది. రోజు మాదిరే బుధవారం కూడా బట్టల షాపుకు వెళుతున్నట్లు తన ఇంట్లో చెప్పి వెళ్లినట్లు బంధువులు తెలుపుతున్నారు. ఏం జరిగిందో ఏమో బట్టల షాపుకు వెళ్లిన తర్వాత అక్కడ వాస్మైల్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. అదే షాపులో పనిచేస్తున్న ఒక అబ్బాయి ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించినట్లు తెలిసింది. అక్కడున్న డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం కడుప లోని రిమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు బంధువులు తెలిపారు. అక్కడున్న పోలీసు సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలి

**బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు**

ప్రొద్దుటూరు, మే 31

ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రెండు లక్షల ఉన్న ఓటర్ల సంఖ్యలో బీసీ ఓటర్లు సుమారు ఒక లక్ష 52 వేలు ఉన్నారన్నారు. కానీ అందుకు తగిన రాజ్యాధికార భాగస్వామ్యం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. కేవలం బీసీల ఓట్లను దండుకోవడమే తప్ప ఏ రాజకీయ పార్టీ బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించే ప్రయత్నం చేయలేదన్నారు. బీసీలకు మేలు చేస్తున్నామని ప్రతి పార్టీ చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. అందుకే బీసీలంతా ఏకమై వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో ప్రొద్దుటూరు తో పాటు నాలుగు స్థానాలను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే స్థానాలను ఏ పార్టీ అయినా కేటాయించకపోతే బీసీలంతా ఏకమై పోరాటం చేసేందుకు కార్యచరణ రూపొందించి బీసీల సత్తా చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు సుంకర వేణుగోపాల్ మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జనాభా ప్రాతిపదికన ప్రొద్దుటూరులో బీసీలకు ఎమ్మెల్యే స్థానం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలా కాని పక్షంలో బీసీలంతా ఏకమై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జింకా మార్కండేయులు కార్యదర్శి మడక సంతయ్య కోశాధికారి జిసి పుల్లయ్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

**టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు**

ప్రొద్దుటూరు, మే 31

ప్రభాతవార్త :



రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను ఎండగడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి లక్షలాది మందిని ఉత్తేజపరుస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రను ప్రొద్దుటూరులో విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ యువనేత నారా లోకేష్ యువగలం పేరుతో చేస్తున్న పాదయాత్ర ప్రొద్దుటూరుకు చేరుకున్న సందర్భంలో పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం చెబుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే అన్నారు కానీ ఎన్నడూ లేని విధంగా అధికార పక్షం అనుచరులు ప్రతిపక్షానికి చెందిన ఫ్లెక్సీలను ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అప్రాజస్వామిక చర్యలు ఏనాడు జరగలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ఇలాంటి చర్యలు ఏ పార్టీకి మంచిది కాదని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు కల్పించుకొని ఇలాంటి చర్యలను నిరోధించే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీకి తమ నాయకునికి స్వాగతం చెప్పే హక్కు ఉంటుందని అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ నాయకులంతా కలిసికట్టుగా విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముక్తియార్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి మండల టిడిపి నాయకులు శెట్టి పల్లె ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫ్లెక్సీలు ధ్వంసం చేసే అనైతిక చర్యలు మంచివి కాదన్నారు. గతంలో ఎన్నడూ ఏ రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు దిగలేదన్నారు ప్రస్తుత వైసిపి నాయకులు ప్రతిపక్ష టిడిపి ఫ్లెక్సీ లను ధ్వంసం చేసి అనైతిక చర్యలకు తెరలేపారన్నారు. కేవలం టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడమేనని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు కల్పించుకొని భవి ష్యత్తులో నిరోధించే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఖలీల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించండి

రాయచోటి, మే 31ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యకమలాపాల కోసం భవనాన్ని నిర్మించుటకు స్థలాన్ని కేటాయించాలని రాయచోటి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్. అల్లాబకాష్ (సిఎల్పీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ లీడ ర్ల సమావేశం కావడానికి వీలయ్యే విధంగా భవనాన్ని నిర్మిస్తామని అందుకోసం స్థలాన్ని కేటాయించాలని తెలియజేశారు. పార్టీ కార్యకర్తలతో, స్థానిక నాయకుల తో కలవడానికి వచ్చిన జాతీయ పార్టీ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేయడా నికి పార్టీ కార్యాలయం లేక చాలా ఇబ్బందికరంగా ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఖదీర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చిన్నిక్రిష్ణ, రామా పురం మండలాధ్యక్షుడు మైసూరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌ఖాన్, జిల్లా ఆర్టిఐ ఛైర్మెన్ అమీర్, యూత్ అధ్యక్షుడు దినకర్ తదితరులు

## ధూమపానంతో అనారోగ్యం

దువ్వూరు, మే 31,

ప్రభాతవార్త:



ధూమపానం చేయడం వల్ల అనారోగ్యంతో పాటు జీవితాన్ని కూడా కాల్చేస్తుందని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్‌బాబు అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దువ్వూరు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ ఎనిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పొగాకు వాడకం మానవాళి మనుగడకు ముప్పన్నారు. దీని వల్ల అలసట, గుండె జబ్బులు, రక్తప్రసరణ జరగకపోవడం, నియంత్రణలో రక్తపోటు ఉండదనే సమస్యలు వస్తాయన్నారు. దూమపానం, చిగుర్ల వాపు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. దూమపానం చేయకుంటే తమ ఆరోగ్యం కాపాడుకోవచ్చన్నారు. ఈ ర్యాలీలో డాక్టర్ రోహిణి, సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది మురళీధర్‌మూర్తి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

కమలాపురం, మే 31,

ప్రభాతవార్త:



సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ సి.వి.రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ధూమపానం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కమలాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సీవీ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు వాడడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడి ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రపంచ వ్యాప్తంగా చనిపోవడం జరుగుతుందని దాని వల్ల కొన్ని సందర్భాల్లో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రజలు ఇప్పటికైనా పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా యువతకు, ప్రపంచానికి ఎంతో మంచి జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సి.అయ్యవారు వారు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## వేరుశనగ విత్తనాల పంపిణీపై అవగాహన కార్యక్రమం

కలికిరి, మే 31,

ప్రభాతవార్త:



మండలంలోని వ్యవసాయ కార్యా లయంలో బుధవారం వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంపై ఆర్‌బీకే సిబ్బందికి వ్యవసాయాధి కారిణి జి.ఆర్.మమతారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి మమతారెడ్డి మాట్లాడుతూ మండలంలో మండ లానికి నారయణి విత్తనాలు మంజూరు కావడం జరిగిందన్నారు. పంటలు వేసే రైతులు తమ తమ రైతు భరోసా కేంద్రాలలో జూన్ నెల 3 నుంచి విత్తనాలు తీసుకోవచ్చన్నారు. నారాయణి రకం 30 కేజీల బస్తా ధర రూ.1773 ఉందన్నారు. విత్తనాలకు వచ్చే రైతులు తమ వెంట ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు తీసుకొని రావాలన్నారు. వేరుశనగ విత్తనాల పంపిణీపై ఆర్‌బీకే సిబ్బంది తమ పరిధిలో ఉన్న రైతులకు తెలియజేయాలని ఏవో మమతారెడ్డి పేర్కొన్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలి

కడప వైద్యవిభాగం, మే 31, ప్రభాతవార్త:

ఏపీ సీఎం జగన్ తన పాదయాత్రలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మరిచారని వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కడప జిల్లా అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కడప కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అలవెన్సులు విడుదల చేయాలన్నారు. సీఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు సమస్యలు తెచ్చి పెడుతున్న జగనన్న భూ సర్వే

**కమలాపురం రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి**

కమలాపురం, మే 31,

ప్రభాతవార్త:



ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేస్తున్నామని చెబుతున్న భూ సర్వే ఏపీ రైతులకు తీవ్ర సమస్యలు తెచ్చి పెడు తోందని కమలాపురం రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డిలు అన్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులతో సంబంధం లేకుండా భూ సర్వేలు జరిపి సరిహద్దులు నిర్ణయించి పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతులకు పంపిణీ చేస్తున్నారు. దీనివల్ల రైతులకు తనకున్న భూమికి రైతులకు పాత పట్టాదారు పుస్తకాల్లోని భూమి విస్తీర్ణానికి చాలా వ్యత్యాసాలు ఉన్నాయని. వాటిని నివృత్తి చేసి సమస్యలు లేని భూముల్ని అప్పగించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వల్ల వైసీపీ ప్రభుత్వం చేతకాని తనం వల్ల ఏపీ రైతాంగం తీవ్ర నష్టాన్ని, ఎప్పుడూ లేని సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోందన్నారు. దీని వల్ల భూ తగాదాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా తక్షణమే భూ సర్వే నిలిపేయాలని లేని పక్షంలో కోర్టులను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, సీహెచ్‌సీ మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో రోగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

రాజంపేట అర్బన్, మే 31 ప్రభాతవార్త

స్థానిక హెల్పింగ్‌హా ్యండ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత వారం రోజులుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణ పేర్కొన్నారు. రోగులకు ఆహారంతో పాటు ఆసుపత్రి బయట నీటి చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామని, నిరుపేదలకు కూడా భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చిన్నిక్రిష్ణ, ఆసుపత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ నాగేశ్వర్‌రాజు, పిల్లి పిచ్చయ్య, హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు రాధాకృష్ణారెడ్డి, రామచంద్రయ్య, రంగస్వామి, అబ్దులా, సుబ్బనరసయ్య, సుబ్బారావు, మణి, ఆనంద్, విశ్వనాధ్, రంగప్రసాద్, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఆటో ఢీ పలువురికి గాయాలు



పెద్దతిప్పసముద్రం, మే 31 ప్రభాతవార్త

పెద్ద తిప్ప సముద్రం మండలంలోని టి.సదుం క్రాస్ సమీపంలోని బుధవారం రోజున కారు - ఆటో ఢీకొనగా ఈ ప్రమాదంలో ఐదు మందికి తీవ్ర గాయాలు కావడంతో పాటు మరో ఐదు మందికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బి. కొత్తకోట వైపు నుంచి మొలకల చెరువుకు వెళ్లే రోడ్డు మార్గాన 1314 నెంబర్ గల కారును ఎస్ భాను తేజ (32) జమ్మలమడుగు గ్రామానికి చెందిన ఇతను కారు వేగంతో నడుపుకుంటూ వచ్చి తనకు ఎదురుగా వస్తున్న కందుకూరు నుంచి బి. కొత్తకోట వైపు వెళ్లే 3081 నెంబర్ గల షేర్ ఆటోను ఢీకొనడంతో కారు ఆటో వాహనాల ముందు భాగాలు నుజ్జు నుజ్జుగా దెబ్బతిన్నాయి. ఆటోలో ప్రయాణిస్తున్న పిటిఎం మండలంలోని వడ్డీపల్లి కు చెందిన వెంకటరమణ( 43) గౌనిపల్లి కి చెందిన బాబాజాన్ (72) రఫీ ఉల్లా (43) కందుకూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రామప్ప (60) మల్లెల గ్రామానికి చెందిన నాగరాజు (60) నిలువురాతి పల్లి కి చెందిన వెంకటరెడ్డి (46) కమ్మ చెరువు గ్రామానికి చెందిన నందిని (25) భాగ్యమ్మ (50) లకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మరుగైన చికిత్స కోసం బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న పిటిఎం పోలీసులు హుటా హుటిన ప్రమాద స్థలాన్ని చేరుకొని జరిగిన రోడ్డు ప్రమాదంపై విచారణ చేపట్టారని అయితే షేర్ ఆటోలో ఆటో డ్రైవర్‌తో పాటు 8 మంది ప్రయాణిస్తున్నారని అలాగే కారులో ఇద్దరు ప్రయాణిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుందని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్ర బాబు తెలిపారు.

# మాలలందరు ఐకమత్యంతో మెలగాలి

**:- రానున్న ఎన్నికల్లో మాలలను విస్మరిస్తే ఓటమి తప్పదు**

**:- ప్రతిఒక్కరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దండి**

**:- హైకోర్టు సీనియర్ న్యాయవాది త్యాగరాజు,కోడుమూరు కాంగ్రెస్ ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణ,బళ్లారి జిల్లా చలవాది మహాసభ అధ్యక్షులు నరసప్ప**





**ఆలూరు,మే 31,ప్రభాతవార్త :** మాలలందరు ఐకమత్యంతో మెలగాలనిత హైకోర్టు సీనియర్ న్యాయవాది త్యాగరాజు,కోడుమూరు కాంగ్రెస్ ఇంచార్జ దామోదరం రాధాకృష్ణ,బళ్లారి జిల్లా చలవాది మహాసభ అధ్యక్షులు నరసప్ప,తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు మంత్రి నరసింహులు అన్నారు. బుధవారం ఆలూరు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మాలమహానాడు నాయకులు హత్తిబెళగల్ ఈరన్న అధ్యక్షతన మాలల సింహగర్జన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. వారికి కర్నూలు జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది,జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ కురుకుంద గోపాల్‌లు ఘనంగా స్వాగతం పలికారు. ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన మాలమహానాడు నాయకులు,కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జెండాలను పట్టుకుని గ్రామ పురవీధులగా గూండా భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో మాలలు 25వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. అయినప్పటికీ మాలలు రాజకీయ అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని ఏ పార్టీలు కూడా మాలలను గుర్తించలేదని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప వారిని గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ వ్యక్తి అయినా విజయం సాధించాలంటే కచ్చితంగా మాలలు కీలకపాత్ర పోషిస్తారనేది ప్రతిఒక్కరు తెలుసుకోవాల్సిన విషయమన్నారు. అలాగే మాలలను విస్మరిస్తే ఓటమి తప్పదన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జీఓ 53,ప్రభుత్వం రద్దు చేసిన 27పథకాలను పున:రుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ఏ పార్టీలు కూడా మాలలను గుర్తించకపోవడం దారుణమని మండిపడ్డారు. భవిష్యత్తులో మాలలకు ఏ రాజకీయ పార్టీ అయితే ప్రాధాన్యతనిస్తుందో వారికి మాత్రమే మాలల మద్దతు ఉంటుందని వారు హెచ్చరించారు. అలాగే మాలల హక్కుల గురించి హైకోర్టు సీనియర్ న్యాయవాది త్యాగరాజు క్షుణ్ణంగా వివరించారు. ప్రతిఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యతో ఏదైనా సాధించవచ్చని వారు పేర్కొన్నారు. మాలలు ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదిగినప్పుడే మాలలు అన్ని రంగాల్లో రాణించినట్లేనని వారు తెలిపారు. విద్యావంతులైనప్పుడే మాలలు అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. హక్కుల సాధన కోసం మాలలు ఐక్యమవ్వాలని అప్పుడే మాలలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. హక్కుల సాధన కోసం చైతన్యవంతులు కావాలన్నారు. బానిసత్వాన్ని పారద్రోలినప్పుడే మాలలకు అన్ని హక్కులు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి తరలివచ్చి మాల సింహగర్జనను విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జనార్థన్,అనంతపురం మహిళా అధ్యక్షురాలు పుష్ప,సీనియర్ నాయకులు పెద్దహ్యాట హెచ్ వీరన్న,దేవనకొండ వైకాపా నాయకులు లుముంబా,ఆలూరు ఎంపిపి జట్టెప్పగారి రంగమ్మ,ఆదోని బాలాజీ,హొళగుంద గాదిలింగ,లింగంపల్లి మల్లి,రాముడు,వందవాగిలి యంకప్ప,హాలహర్వి రంగముని,నేమకల్ ఆనంద్,హత్తిబెళగల్ లక్ష్మినారాయణ,మొలగవల్లి నాగరాజు,ఆలూరు ఎల్ఐసి రాము,పెద్దహ్యాట వీరభద్ర,మల్లికార్జున,నాగరాజు, భరత్,వీరేష్,సిఐటియు జిల్లా అధ్యక్షులు సత్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందించాలి

**హాలహర్వి,మే 31,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపిడిఓ ఆంటోనిలు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం అమ్మఒడి,వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వ్యక్తులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండ పైప్‌లైన్ మరమత్తులు,కొళాయిల మరమత్తులు చేసి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సంక్షేమ పథాలు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. కావున ప్రజలు తమ సమస్యలను సచివాలయాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గ్రామాలకు మంజూరైన అభివృద్ధి నిధులు గ్రామాల వార్డుమెంబర్లు,సర్పంచ్‌లు,ఎంపిటిసిల తీర్మాణం ద్వారా ఆమోదించి అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యుడు లింగప్ప,వైస్ ఎంపిపి నాగేష్,ఈఓపిఆర్‌డి మల్లికార్జున,ఏఓ శివశంకర్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, రామాంజనేయులు,ఆనంద్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఐటం నెం. 2

## ఖాళీగా ఉన్న ఆయా(హెల్పర్) పోష్టులకు దరఖాస్తులు చేసుకోండి

**నందికొట్కూరు,మే 31,ప్రభాతవార్త:** నందికొట్కూరు ఐసిడియస్ ప్రాజెక్టులోని ఖాళీగా ఉన్న రెండు ఆయా(హెల్పర్స్) పోష్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సి.డి.పి.ఓ.కోటేశ్వరి తెలిపారు. నందికొట్కూరు మండలం శాతనకోట -3లో 1 (బిసి.బి,) మిడుతూరు మండలం సున్నంపల్లి అంగన్‌వాడీ కేంద్రం 1(బిసి.డి). అభ్యర్థి తప్పని సరిగా 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థినులు తప్పని సరిగా విఇవాహిఇతులై ఉండాలని, అలాగే స్తానికులై ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీ జనవాస ప్రాంతాలలో అభ్యర్థినీలలో 21 ఏళ్ళు నిండిన వారు లేనిచో 18 ఏళ్ళ వారిని పరిగణంలోకి తీసుకొనబడుతుందన్నారు. జూన్ 4వ తేదీ లోపు దరఖాస్తులు సాయంత్రం అయిదు గంటలలోపు అందజేయాలన్నారు.

## ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం



**గడివేముల, మే31, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేముల లోని స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో బుధవారం మండలంలో పనిచేసిన విద్యుత్‌శాఖ ఏఈ రంగరాజు పదవీవిరమణ పొందారు. ఈ మేరకు పదవీ విరమణ కార్యక్రమం తోటి విద్యుత్‌శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ రమణారెడ్డి, ఏడీఈ సతీష్‌కుమార్‌రెడ్డి, ఏఈ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, వృత్తికే గానీ ప్రవృత్తికి కాదని, మండలంలో విజయవంతంగా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రజల్లో, అధికారుల్లో రంగరాజు మన్ననలు పొందాడన్నారు. రాబోవు జీవితంలో ఆయురారోగ్యాలతో కుటుంబంతో మంచి జీవతం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీమన్నారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాగదేవత విగ్రహా ప్రతిష్ట

**-వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో నాగదేవత పునఃప్రతిష్ట**

**-సిఐ,ఎస్సైల ఆధ్వర్యంలో ప్రతిష్ట పూజలు**



**వెల్దుర్తిమే 31,ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం నాగదేవత విగ్రహా ప్రతిష్ట పూజా కార్యక్రమం పండితులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున వెల్దుర్తి సిఐ యుగంధర్ దంపతులు,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,గ్రామపెద్దలు,అశేష భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఏకాదశి కావడంతో నాగదేవత విగ్రహా మహాస్నానంతో యంత్ర ప్రతిష్టాపన చేశారు.పురాహుతి, మహామంగళహారతి,మహనైవేద్యం స్వస్తి కార్యక్రమంతో నాగదేవత ప్రతిష్ట ముగిసింది.గత రెండు రోజులుగా ఈ పూజా కార్యమ్రాలు చేపట్టారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు.

## పుస్తకాలు మంచి నేస్తాలు - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 31,ప్రభాతవార్త :** పుస్తకాలు మంచి నేస్తాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం పుస్తకాలు చదవడానికి వినియోగించినప్పుడు ఉన్నత విద్యావంతులుగా రాణిస్తారన్నారు. బిఈడి కళాశాల లెక్చరర్ సురేష్ నాయుడు మాట్లాడుతూ మన మాతృభాష అయిన తెలుగును మరువకూడదన్నారు.విద్యార్థులకు తెలుగు ఉచ్చారణ గురించి సురేష్ నాయుడు వివరించారు. విద్యార్థులు క్యారమ్స్,చెస్, రింగ్ ఆటలు అడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థులు22 మంది పాల్గొన్నారు. వీరికి గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ బిస్కెట్లు చాక్‌లెట్లు అందజేశారు.

## మాలల సింహగర్జన జయప్రదం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

**:- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది**



**హొళగుంద,మే 31,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో బుధవారం జరిగిన మాలల సింహగర్జనను జయప్రదం చేసిన ప్రతిఒక్క మాల కుటుంబానికి మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి వచ్చిన సోదర,సోదరీమణులకు,మాల కుటుంబ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మాలమహానాడు సింహగర్జన పార్టీలకు అతీతంగా జరిగిందన్నారు. మాలలంతా ఐక్యంగా ఉంటామని రాబోయే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో మాలల సత్తా ఏమిటో చూపుతామని ఆయన అన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు హెచ్ వీరన్న,జిల్లా కమిటీ సభ్యులు పెద్దహ్యాట వీరభద్ర,పెద్దహ్యాట చంద్ర,శేషగిరి,హెచ్ ప్రకాష్,హెచ్ మల్లికార్జున,చలవాది హుసేన్ తదితరులున్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే చర్యలు తప్పవు



**ఆలూరు,మే 31,ప్రభాతవార్త :** ఎవరైనా అక్రమ మద్యం తరలిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఆలూరు సిఐ వెంకటేశులు హెచ్చరించారు. బుధవారం వేకువజామున 4గంటల సమయంలో అక్రమ మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తులపై దాడి చేసి మొలగవల్లి గ్రామానికి చెందిన బోయ గోవిందప్ప, నరసింహులును అరెస్టు చేసి వారి వద్ద నుండి 1152 90ఎంఎల్ పరిమాణం గల జాన్స్ ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లు మరియు 2మోటర్ సైకిళ్లు సీజ్ చేసినట్లు ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## మహిళా సాధికారిత తెదేపాతోనే సాధ్యం

**:- ఘనంగా ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు**




**ఆదోని,మే 31,ప్రభాతవార్త :**రాష్ట్రంలో మహిళల సాధికారిత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ కె మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబునాయుడు టిడిపి మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందని ఈ మేనిఫెస్టో మహిళలు,రైతులు,నిరుద్యోగులకు మేలు జరిగే విధంగా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం కింద మహిళలకు టికెట్టు లేని ప్రయాణం కల్పించడంవంటి బృహత్తర పథకాలను మహానాడు వేదిక సాక్షిగా ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. అన్నదాత పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం,నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు,ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు శాంతి,షాదికా బేగం,నూర్జహాన్,శ్రీదేవి,ఈరమ్మ, నాయకులు శివప్ప,బసవరాజు, వీరేష్,వెంకటేష్,సజ్జత్,ధనసింగ్,బాలాజీ, లక్ష్మన్న,రామకృష్ణ, వెంకట్రావు,రామాంజి,నాగరాజు,నాగప్ప,మల్లికార్జున,షణ్ముక తదితరులు పాల్గొనా న్నరు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహిం చబడుతున్నాయి.కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాల తోనూ,ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మల చబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## గృహనిర్మాణాలను వేగవతంచేయాలి - ఎంపిడివో బివి.రమణ



**పగిడ్యాల, మే 31,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలనీ ఎంపిడివో బివి.రమణ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం గృహనిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సకాలంలో మండలంలోని అయా గ్రామాలోని జగనన్న కాలనీలలో చేపట్టిన గృహనిర్మాణాలను పూర్తిచేయించేందుకు బాధ్యత అందరిదై ఎంతైనావుందన్నారు. వారికి ఇచ్చిన టార్గట్‌ను పూర్తిచేయాలనీ ఎంపిడివో బివి.రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జెఇ జ్యోతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, అయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

2పిటికె : మాట్లాడుతున్న నాయకులు

## నియోజకవర్గ అభివృద్దిని విస్మరించిన ముఖ్యమంత్రి జగన్

**పత్తికొండ,మే 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,మండల కార్యదర్శి రాజాసాహెబ్‌లు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎంగా నాలుగేళ్లు పూర్తి చేసుకుని మాట తప్పి,మడమ తిప్పి పత్తికొండకు వస్తున్న సిఎం జగన్‌రెడ్డికి పత్తికొండ నియోజకవర్గం సమస్యలతో స్వాగతం పలుకుతుందన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన పత్తికొండ ప్రాంతం,కొన్నిదశాబ్దాల నుండి అబివృద్ధికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోయి జీవనం చేస్తున్నారన్నారు. పంటపొలాలకు సాగునీరు లేక వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ నిరంతరం అనావృష్టితో పంటలు పండక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పత్తికొండలో పాలిటెక్నిక్ కళాశాల,బాలికలకు బిసి హాస్టల్ ఏర్పాటు తదితర హామీలు ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా నేటికీ మీరు ఇచ్చిన హామీలు ఏఒక్కటే అమలు కాకపోవడంతో నియోజకవర్గం మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ఇప్పటికైనా పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిని నీటితో నింపాలని,హంద్రీనీవా కాలువ స్థిరీకరణ పనులు పూర్తి చేసి పిల్ల కాలువల నిర్మాణం చేసి ఆయకట్టు భూములకు నీరందించాలన్నారు. టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ,బిసి బాలికల హాస్టల్,పాలిటెక్నిక్,100పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు భీమలింగప్ప,సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాసు,కృష్ణ కారన్న,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు నెట్టికంటి,రంగన్న,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దఈరన్న,ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పెద్దయ్య,ఏఐఎస్ఎఫ్ నజీర్ తదితరులున్నారు.

## నిత్యన్నదాన వితరణ,ప్రాణదాన ట్రస్ట్‌కు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు కర్నూలు వాస్తవ్యులు బి.నాగిరెడ్డి అనుదాత రూ.1,00, 011/-ల విరాళమును,అదే విధంగా కరూ న్లు జిల్లా వాస్తవ్యులు బి.నాగమల్లేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1,00,011/ల విరాళమును దాతలు విడివిడిగా పర్యవేక్షకురా లు హిమబిందుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం),మే 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఎమ్మిగనూరు మండలం నాగలాపురం గ్రామానికి చెందిన కుమ్మరి రామాంజినేయులు,శివ నసాయికుమార్ అనే ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు.ఈ వ్యక్తుల వద్దనుండి 96 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.వీరు వాడిన స్కూటర్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు.ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఐ.ఎ.ఎస్



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుదువారంనాడు ఐ.ఎ.ఎస్. స్పేషల్ చీఫ్ సేక్రటరి అగ్రికల్చర్,కొ-అపరేషన్,అనిమల్ హజ్‌బెన్‌డ్రి,డైరీ దేవల్‌ప్‌మెంఉ అదికారి గోపాల కృష్ణ దివేది మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరు కునా న్రు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్దంగా ఆలయ ఈఓ. ఎస్.లవన్న,అర్చక స్వాములు సా దర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేద పండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు.తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందించారు.

## కడుపునొప్పి తాళలేక రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, మే31, ప్రభాతవార్త ;** కడుపు నొప్పి తాళలేక ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. రైలే వ్ ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని-ఇస్వీ రైలే వ్స్టేషన్‌ల మధ్య డోన్ లైన్ ట్రాక్ కి.మీ.500/16 వద్ద కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామనివాసి అయిన ఎస్.కాసింపీరా(32) కడుపునొప్పి తాళలేక జీవితంపై విరక్తి చెంది బుధవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఖాజాబీ చెప్పిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైలే వ్ ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి రైలే వ్ టికెట్ లేదని చెప్పారు.

## క్రీడా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే



**ఆత్మకూరు,మే 31,ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్మించే ఇండోర్ స్టేడియంకు భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆత్మకూరు క్రీడాకారులకు పుట్టి నిల్లు లాంటిదని, భవిషత్తులో క్రీడాకారులకు అన్ని వసతు లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. క్రీడాకారులు పోటీలలో విజేతలు నిలిచి మెడల్స్ సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు, మున్సి పల్ చైర్మన్, ఎం.పి.పి., కౌన్సి లర్లు, జడ్పీటిసి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధిలో వింతచేష్టలు..

### - పేరు ఒకరిది..కూలీ మరొకరిది..



**మద్దికెర,మే 31,ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు. కిందిస్థాయి నుండి పైస్థాయి అధికారులకు మామూలు అందుతున్నాయో ఏమో కానీ అర్థం కావడం లేదు. ఉపాధిలో వింత చేష్టలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని ఉపాధి కూలీలే స్వయాన వారి గోడు వినిపించారు. పెరవలి గ్రామంలో రాత్రి సమయంలో జెసిబి ద్వారా గుంతలు తవ్వి ఉదయం వెళ్లి ఫోటోలు దిగడం కూడా జరుగుతుందని స్వయాన ఉపాధి కూలీలు ఒప్పుకుంటున్నారు. అగ్రహారం గ్రామంలో విచ్చలవిడిగా పేరు ఒకరిది కూలీ మరొకరిది అన్నట్లుగా వచ్చిన వారికి రాని వారికి బదులు అని చెప్పి హాజరు వేసుకోవడం కూడా జరుగుతుంది. ఇదే విషయంపై అదే గ్రూపులో ఉన్న ఒక సభ్యుడు లేవనెత్తడంతో ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో..అధికారులకు మామూలు ఇచ్చేందుకు అందరికి హాజరు వేస్తున్నామని చెప్పుకొచ్చాడు. మండలంలో విచ్చలవిడిగా పేరు ఒకరిది కూలీ మరొకరిది తతంగం మొదటి నుండి జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం గమనార్హం.

**ఏపిఓ వివరణ :-** ఈ విషయమై ప్రభాతవార్త ఏపిఓను వివరణ కోరగా ఉదయం మేటి మరియు అందులోని సభ్యుడు గొడవకు దిగడం జరిగిందనే సమాచారం మాత్రం తెలిసింది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ గంగులను కలిసిన నూతన సిఐ



**ఉయ్యలవాడ, మే 31, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలోని గంగుల స్వగృహంలో మాజీ శాసన మండలి విఫ్ గంగులు ప్రభాకర్‌రెడ్డిని ఇటీవల బదిలీపై వచ్చిన సిఐ రమేష్‌బాబు మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. ఆళ్లగడ్డలో అనుభవం ఉన్న సిఐని ఆత్మీయంగా పలక రించారు. విధి నిర్వహ ణలో పారదర్శకంగా నిష్పక్షపా తంగా వ్యవహారించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని సిఐ రమేష్‌బాబుకు సూచించారు.

# ఫుట్‌పాత్‌లా.. వ్యాపారాలకు అడ్డాలా...

**నంద్యాల టెక్కె, మే 31, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని ఫుట్‌పాత్‌లు వ్యాపారాలకు అడ్డాలుగా మారిపోయాయి. అక్రమణలు తొలగిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు బీరాలు పలకడం తరువాత తుస్సుమంటూ తప్పుకోవడం గత కొన్ని సంవత ్సరాలుగా నంద్యాల్లో జరుగుతున్న తతాంగం. గతంలో ఉప ఎని ్నకల సమయంలో తెదేపా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అక్రమణలు తొలగించి రోడ్ల వెడల్పు చేయించి డివైడర్లు, ఫుట్‌పాత్‌లు నిర్మించారు. ప్రభుత్వాసుపత్రి నుండి శ్రీనివాస్‌నగర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఇటు శ్రీనివాస సెంటర్ నుండి సంజీవనగర్ గేట్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నడకదారిన వెళ్లెందుకు పాదాచారులకు ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. కానీ షాపుల యజమానులు రోడ్లమీద వ్యాపారాలు చేసేవారు వాటిని అక్రమించుకొని యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో పాదాచారులు రోడ్లమధ్య నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. రోడ్లమీద నడవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున ్నప్పటికి అధికారుల్లో గానీ ప్రజాప్రతినిధుల్లో గానీ ఎలాంటి చలనం లేదు. ఇప్పటికే నంద్యాల జిల్లాగా ఏర్పాటు అయినందున వాహనాల సంఖ్య, ఇతర ప్రాంతాల నుంచి పనుల కోసం జిల్లా కేంద్రానికి వచ్చే వారి సంఖ్య పెరిగిపోయింది. గత ఏడాది పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో అక్రమణలు తొలగిస్తామని పురపాలక శాఖ కమిషనరు హెచ్చరికలు జారీచేసి హడావిడి చేసి కొంతవరకు అక్రమణలు తొలగించిన తరువాత చేతులు దులుపుకున్నారు. అక్రమణలు తొలగింపును మధ్యలో ఎందుకు అపివేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారనో---కోర్టుకు వెళ్లారనో...ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందనో తదితర కారణాలతో అక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని నిలిపివేయడం చుస్తే లోగుట్టు పేరుమాళ్లకెరుక అన్నట్లు ఉంది. దీన్నిబట్టి చుస్తు అక్రమణలు తూతుమంత్రంగా నిర్వహించి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఏదోవిధంగా అక్రమణలు తొలగించినా తరువాత అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో యధావిధిగా ఫుట్‌పాత్‌లను అక్రమించి తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇక



టెక్కె మార్కెట్‌యార్డు ప్రాంతంలో వ్యాపారులు తమ వ్యాపారం ఫుట్‌పాత్‌పై గ్రీల్‌వేసి శాశ్వతంగా అక్రమంగా నిర్మాణలు చేపట్టడం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహారించడం చుస్తే పనులు అనుమానాలకు తావిస్తుంది. ప్రతిరోజు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రహదారి వెంట వెళ్తున్నప్పటికి ఏమి తెలియనట్లుగా వ్యవహారిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు చివరకు వ్యాపారాలకు నిలయాలుగా మారాయి. ఇప్పటికైనా అధికారులు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన అక్రమణలు తొలగించి పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

### :- 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

### :- పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### :- జిల్లా ఎస్‌పి జి కృష్ణకాంత్ ఐపిఎస్

**పత్తికొండ,మే 31,ప్రభాతవార్త :** వైఎస్సార్ రైతుభరోసా కార్యక్రమం సందర్భంగా పత్తికొండకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు గురువారం రానున్న నేపథ్యంలో బుధవారం పత్తికొండ సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ ఐపిఎస్ పలు సూచనలు, సలహాలు చేసి దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ పత్తికొండలో ముఖ్యమంత్రి జగన్ పర్యటించే రూట్ అండ్ రూఫ్-టాప్ ప్రాంతాలలో,సిఎం కాన్వాయ్,హెలిప్యాడ్,బహిరంగ సభ సమావేశ ప్రాంగణం,తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే స్పెషల్ పార్టీ పోలీస్ బృందాలు,పోలీసు జాగీలాలు,బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. సున్నితంగా వ్యవహరించాలని, వాహనాల పార్కింగ్,ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండ చూసుకోవాలన్నారు. అలాగే చేయకూడనివి,చేయవలసిన వాటి గురించి తెలిపారు. అనంతరం సిఎం కాన్వాయ్ రిహార్సల్స్‌ను,హెలిప్యాడ్, ముఖ్యమంత్రి బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సృజన, ఎస్పీ



కృష్ణకాంత్ ఐపిఎస్‌లు కలిసి పరిశీలించారు. నలుగురు అడిషనల్ ఎస్పీలు,19మంది డిఎస్పీలు,57మంది సిఐలు,119మంది ఎస్ఐలు,473మంది ఏఎస్ఐలు/హెడ్‌కానిస్టేబుళ్లు,815మంది కానిస్టేబుళ్లు,70 మంది మహిళా పోలీసులు,396మంది హోంగార్డులు,2సెక్షన్ల ఏఆర్ సిబ్బంది, 2స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఐపిఎస్,అడిషనల్ ఎస్పీలు,డిఎస్పీలు,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది వున్నారు.

## టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**బనగానపల్లి,మే 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసిందని, ఎం.ఎల్.ఎచ్‌పిలు, ఏఎన్ఎంలు హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉండాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన వైద్యశాల భవనాన్ని పరిశీలించి ఎమ్మెల్యే సహకారంతో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం డా.శివశంకరుడు ఆధ్వర్యంలో ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా ర్యాలీ నిర్వహించారు. మాతృ మరణాలు తగ్గించాలని, గర్భవతులు, బాలింతలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యరక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పలుకూరు పిహెచ్‌సి అకస్మికంగా తనికీ

**నంద్యాల,మే 31,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల డియంహెచ్ వెంకటరమణ పలుకూరు పిహెచ్‌సి అకస్మికంగా తన్కిఈ చేశారు. తనికీలో బాగంగా మాతా శిశు సంరక్షణ సేవలను జాగ్రత్తగా నిర్వహించాలని మరియు ప్రతి నెల 9వ



తేదిన ప్రదానమంత్రి సురక్షిత మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రమాదకర సంకేతలక్షణాలు కలిగిన గర్బిణీ స్త్రీలను గుర్తించి వీగరిని 108 వాహనంద్వారా మెరుగైన సేవల కొరకు ఉన్నత అసుపత్రులకుపంపావలెనని ఆదేశించారు. హెచ్ఐయంయస్ సియస్‌యస్‌యం పోర్టల్‌లను ఎప్పటికప్పుడు అప్డోడ చేయాలని యస్‌సిడి-సిడిసర్వేలను వేగవంతము చేయాలని క్షయవ్యాదులను మరియు వాటికి సంబందించిన రికార్డులను తనికీ చేసి విదుల పట్ల నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటుమాని హెచ్చరించారు అదేవిదముగా టంగుటూరుతో నూతనముగా నిర్మించిన ప్రాదిమిక అరోగ్య కేంద్రమును దర్శిచిప్రజలకు నాణ్యమైన వైద్య ఆరోగ్యసేవలను అందించాడానిక సిద్దంగా వున్న వార్డు లేబర్ రూంను ఎపి గదిని ల్యాబ్‌ను వ్యాదినిరోగక గదిని పరిశీలించారు.

## సిఎం జగనన్న సభను విజయవంతం చేయండి : బొమ్మనరవిరెడ్డి

**వెల్దుర్తి,మే31,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అధ్యక్షతన జూన్1న నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) సభకు వైకాపా శ్రేణులు,ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అన్నారు.స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం ఆయన జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పాటై 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిఎం హోదాలో జగనన్న పత్తికొండకు మొదటిసారిగా వస్తున్నారన్నారు.పతి ్తకొండలో వైఎస్సార్ రైతుభరోసా సభ నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమానికి వెల్దుర్తి మండలం నుంచి దాదాపుగా 250 వాహనాలు,15 బస్సులు,40 టాటా ఏసి ఆటోలు, వైకాపా నాయకుల స్వంత వాహనాలలో వేలాదిగా వైకాపా శ్రేణులు,ప్రజలు తరలి వెళ్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో జరగని అభివృద్ది ఈ నాలుగు సంవత్సరాల్లో పత్ ్తకొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవమ్మ చేసి చూపించారన్నారు.వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు పనులు,వెలు ్దర్తికి క్రిష్ణగిరి నుంచి పైపులైన్ ద్వార రూ.3కోట్లకు పైగా ఖర్చుతో త్రాగునీరు అందించారన్నారు.వెల్దుర్తిలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,ఎస్.పేరేముల,శ్రీరంగాపురం,యల్.కొట్టా ల గ్రామాలకు తారురోడ్డు,వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండం వరకు డబుల్‌రోడ్డు,వెల్దుర్తి వద్ద బ్రిడ్జి ఏర్పాటు ఇలా ఎన్నో కార్యక్రమాలు కోట్లా ది రుపాయల నిధులతో అభివృద్ది పనులు ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కృషితో జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,ముస్లిం మైనారిటీ మండల కన్వీనర్ జి.యస్.ఆరిఫ్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ రాజు,సుధీర్‌రెడ్డి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిమానం సంపాదించినది "వార్త" పత్రిక

### -ఎన్నో పత్రికలు ఉన్నా "వార్త" పత్రికల్లో ఘనపాటి



**నంద్యాల విద్య, మే 31, ప్రభాతవార్త:** సమాజంలో పత్రికలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. పత్రికలు ఆ స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే నీతి, నిజాయితీ అన్యాయాన్ని ఎదుర్కొని పేదల పక్షాన పోరాడే "వార్త" దినపత్రికకే సాధ్యమని ప్రముఖ న్యాయవాది, మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వార్త 27వ వార్షికోత ్సవ పుస్తకాన్ని అవిష్కరించారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా మానవుల జీవనశైలీలో మార్పులకు అనుగుణంగా వార్తపత్రికల్లో కథనాలు రావడం ఆనందాన్ని కలుగచేస్తుందన్నారు. గత మూడు దశాబ్దాలుగా వార్త దినపత్రికలు పాఠకుల మనస్సులు దోచుకున ్నదన్నారు. నిజాయితీకి నిలువుటద్దంలా ఉన్న ఈ వార్త పత్రికలు న్యాయపరమైన అంశాలు కూడ వసు ్త న్యాయవాదులకు ఉపయోగపడే అంశాలు ఉన్నాయన్నారు. వార్త దినపత్రిక నిర్భయంగా నిజాయితీగా వార్తలు రాస్తున్నారని నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో గత ఏడాది కాలంగా వస్తున్న వార్తలు చుస్తున్నామని అవినీతికి వెలికితీసే అంశాలు చాల ఉన్నాయని పేర్కొన్నారు. భజన పరంగా కాకుండా ఇన్విస్టిగేషన్ రూపంలో వార్తలు రాస్తున్న దినపత్రికకు మరింత అభివృద్ది సాధించాలని ఆయన కోరారు. సమావేశంలో తాతిరెడ్డి మనిష్‌రెడ్డి, బాలు, విద్య విలేఖరి ఎస్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉలిగమ్మ దేవర



**హొళగుంద,మే 31,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో వైసిపి నాయకులు తోక వెంకటేష్ ఉలిగమ్మ అవ్వ దేవరను వైభవంగా జరిపించారు. ఈ దేవర కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. అలాగే రాబోవు 30ఏళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ముఖమంత్రిగా ఉంటారని జోస్యం చెప్పారు. తదనంతరం మంత్రి సోదరులను శాలువా,పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,మండల కన్వీనర్ షఫీవుల్లా,సొసైటీ చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,ఎంపిపి తనయుడు ఈసా,అగ్రికల్చర్ వైస్ చైర్మన్ కుమారస్వామి,బాగోడి బాలాక్షి, ఉప సర్పంచ్ భర్త దొడ్డబసప్ప,ఎంపిటిసి తనయుడు షేక్షావలి,సర్పంచ్ తనయుడు పంపాపతి,సోమిరెడ్డి,వైసిపి యువ నాయకులు దర్గప్ప,కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,ఇమామ్ హుసేన్,ఎస్‌కె గిరి, కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్,ఆలూరు మండల కన్వీనర్ వీరేష్,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సదన్‌లో పాల్గొన్న పీఠాధిపతి



**మంత్రాలయం,మే 31,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్ పట్టణంలో నిర్వహించిన బ్రాహ్మణ సంక్షేమ సదన్ కార్యక్రమంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు బుధవారం పాల్గొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముఖ్యమంత్రితో పాటు పీఠాధిపతి మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రిని శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,పరిమళ ప్రసాదం,పట్టువస్త్రాలు,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టాలి - ఎస్పీ



**నందికొట్కూరు,మే 31,ప్రభాతవార్త:** గ్రామాలలోని నాటు సారా తయారి, రవాణా వినియోగంపై గట్టి నిఘా పెట్టినిర్దిష్ట కార్యాచరణ ద్వారా వాటిని అరికట్టాలని నంద్యాల ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్లను అకస్మిక తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించి అనంతరం స్టేషన్ పరిసరాలను, రిసిప్షనిస్ట్ ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని చట్ట పరిధిలో పరిష్కారించాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులన పరిశీలించి పట్టదగిన నేరముల ఉంటే వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు. మహిళల, బలహీన వర్గాలపై జరిగే నేరాలపై కేసులు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి సకాలంలో కోర్టులో చార్జ్‌సీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రుల సమయంలో గస్తీ పెంచి దొంగతనాలను నివారించాలన్నారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను సంభందిత అధికారుల అనుమతితో త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. అవినీతికి తావులేకుండా సిబ్బంది అధికారులు పనిచేయాలని తెలిపారు. సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గణేశ సదనము పరిశీలించిన ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో టూరిస్ట్ బస్టాండు సమీపంలో భక్తుల వసతి కోస ం 224 గదుల సముదాయంను బుదువారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తదుపరి ఈఓ లవన్న మాట్లడుతూ గణేశ సదనములో భక్తులకు గదులను కేటాయించేందుక అవసరమైన కౌంటర్లు,కంప్యూటర్ సిస్టములను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అదికారులను ఆదేశించారు.అదే విధంగా గణేష్ సదనం ప్రాంగణము నందు భక్తులకు ఆలయ వేళలు,ఆర్జితసేవల వివరాలు,విరాళాల పథకాలు మొదలైనవి తెలిసే విధంగా సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రచార విబాగాన్ని ఆదేశించారు.అనంతరం గణేశసదనములో జరుగుతున్న ల్యాండ్ స్కెపింగ్ పనులను(పచ్చికబయలు ఏర్పాటు పనులు) కూడా పరిశీలించారు.సుందరీకరణలో బాగంగా గణేశ సదనము ప్రాంగణములో మరిన్ని పూలమొక్కలను, క్రోటాన్ మొక్కలను నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈలు రామకృష్ణ, నరసింహారెడ్డి,సహయ కార్యనిర్వహణాదికారి శ్రీనివాసరెడ్డి,ఇన్‌చార్జ్ డిఈ చంద్రశేఖర్‌శా స్త్రి,ఏఈ బి.భవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వామివారు కోరిన కోర్కెలకు కొంగుబంగారం





నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కొండమాయపల్లె మజరా వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలిసివున్న శ్రీవాసపుర వెంకటేశ్వరస్వామి చాల పురాతనమైన ప్రసిద్ది గాంచిన దేవాలయం. ఈదేవాలయం సుమారు 850 సంవత ్సరాల క్రిందట చోళరాజుల కాలంలో నిర్మించినట్లు పూర్వికుల ద్వారా తెలిసింది. ఈస్వామి చుట్టు 7 గ్రామాలు వున్నట్లుగా చరిత్ర తెలుసో ్తంది. వాసపురం, సంజీవరాయుని పేట, కుట్లగూరు పల్లె, వెలగలపల్లె, గాజుల దిన్నె, గుంప్రమాన్‌దిన్నె కాలక్రమేనా ఈ గ్రామాలన్ని కూడ కనుమరగైపోగా ఈదేవాలయం నకు వెలగలపల్లె ఒక్కటే నిలిచి ఉంది. పూర్వం ఈగ్రామాలే కాక రుద్రవరం మండలంలోని గ్రామాలన్ని కూడ వైశాఖ మాసంలో శ్రీస్వామివారికి 11 రోజులు బ్రహ్మోత ్సవాలు అత్యంత వైభవంగా జరుగుచుండేను. స్వామివారికి కళ్యాణం, వైశాఖ శుద్దపౌర్ణమి రోజున చుట్టు గ్రామాల వారు శ్రీస్వామివారికి తలంబ్రాల బియ్యం తీసుకొని వచే ్చవారంటా స్వామివారి కళ్యాణం తరువాత భక్తాదులకు అన్నదానం చేయుచుండేవారట ఈబ్రహ్మోత్సవ సమయాల్లో చోళరాజుల వారు ఇక్కడే విడిది చేసేవారట. ఈదేవస్థానం అవరణాలు ఇప్పటికి కూడ దేవత మహా సర్పం. తిరుగుచుండేనని చుట్టు పక్కల ప్రజలు తెలిపారు. శ్రీవాసపుర వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం మరియు అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం ఒకేకాలంలో నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుసో ్తంది. ఇక్కడ వెంకటేవ్వరస్వామి కాక అతిపూరాతనమైన శ్రీకాళివిశ్వేశ్వరస్వామి వెలిసి ఉన్నాడు. ఈదేవాలయానికి కార్తీక మాసంలో, మాఘమాసంలో ఆరుద్ర నక్షత్రం వల్ల స్వామివారికి అభిషేకాలు చుట్టుపక్కల గ్రామాల వచ్చి జరుపువారు. ఈదేవాలయం మనకు చుట్టుపక్కల గ్రామాల వారు ఇక్కడ వివాహా కార్యక్రమాలు, పుట్టువెంటుకల కార్యక్రమాలు ఇంకా అనేక కార్యక్రమాలు చేసుకునేడివారట. శ్రీస్వామివారు కోరిక కోర్కెలకు కొంగుబంగారం.